'నూతన' సందడి

నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు మిన్నంటాయి. పల్లె నుంచి పట్టణం వరకూ సందడి నెలకుంది. 2023 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. 2024 సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఆదివారం అర్ధరాత్రి నుంచే వయస్సుతో సంబంధం లేకుండా అందరూ రోడ్లపైకి వచ్చి కేరింతలు కొట్టారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వీధులను రంగవల్లికలతో ముంచెత్తారు. యువతీ యువకుల డ్యాన్స్‌లు, డీజే సౌండ్‌లు, బాణసంచా శబ్ధాలతో వినువీధులు హోరెత్తాయి. కొత్త సంవత్సరంలో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. అలాగే చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సోమవారం తెల్లవారుజామునుంచే ప్రజాప్రతినిధులు, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఉద్యోగులు, రాజకీయ నాయకులు పోటీపడ్డారు. కొత్త సంవత్సరం వేళ కేక్‌లు, మిఠాయిలు, పండ్లు, పూల బొకేలకు గిరాకీ పెరిగింది.



శ్రీకాకుళం కల్చరల్:రివర్‌వ్యూపార్కులో గీతాలు ఆలపిస్తున్న గాయకులు



శ్రీకాకుళం కల్చరల్: రివర్‌వ్యూ పార్కులో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఓబులేసు



రణస్థలం: పాతర్లపల్లిలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



శ్రీకాకుళం కల్చరల్: కేంద్ర గ్రంథాలయంలో నూతన సంవత్సర వేడుకలు



శ్రీకాకుళం న్యూకాలనీ: ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయ సంఘ నాయకులతో డీఈవో వెంకటేశ్వరరావు, ఏపీసీ డాక్టర్ జయప్రకాష్, డీవైఈవోలు



శ్రీకాకుళం న్యూకాలనీ:ఇంటర్మీడియెట్ విద్య డీవీఈవో ప్రకాశరావును సత్కరిస్తున్న ప్రిన్సిపాళ్లు



శ్రీకాకుళం న్యూకాలనీ:ఇంటర్ బోర్డు ఆర్ఐవో దుర్గారావుకు ప్రిన్సిపాళ్లు, లెక్చరర్ల శుభాకాంక్షలు



శ్రీకాకుళం క్రైమ్: క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక



రణస్థలం: విజయనగరంలో మంత్రి బొత్స సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: శ్రీకాకుళంలో మంత్రి ధర్మాన ప్రసాదరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్: జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు



రణస్థలం: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ పిన్నింటి రజని, వైఎస్సార్‌సీపీ నాయకుడు సాయికుమార్



జి సిగడాం: ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉద్యోగస్తులు



జి సిగడాం: నడిమివలసలో ఎంపీపీ మీసాల సత్యవతికి శుభాకాంక్షలు తెలుపుతున్న వివిధ సంఘాల ప్రతినిధులు




రణస్థలం: పేదలకు ఆహారం అందజేస్తున్న పైడిభీమవరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



ఎచ్చెర్ల క్యాంపస్: విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రీకాకుళం ఆర్‌జీయూకేటీ క్యాంపస్ డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధనబాలజీ



శ్రీకాకుళం రూరల్: మంత్రి ధర్మానకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్, ఎస్పీ రాధిక



శ్రీకాకుళం రూరల్:మంత్రి ధర్మాన ప్రసాదరావుకు విసెష్ చెబుతున్న జేసీ నవీన్



శ్రీకాకుళం పాతబస్టాండ్: కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రెవెన్యూ సిబ్బంది



శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు చెబుతున్న బార్‌అసోసియేషన్ ప్రతినిధులు

క్లుప్తంగా

ఘనంగా నమ్మాళ్వార్ పరం పదోత్సవం



తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి నమ్మాళ్వార్ పరంపదోత్సవం ఘనంగా జరిగింది. అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో నమ్మాళ్వార్‌ను రథంలో ఉంచి గుడిచుట్టూ తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఐదు రోజులుగా నాలాయన దివ్యప్రబంధంలో 1110 పాశురాలను, తిరువాయి మజీ చదివి ముగింపు ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రపంచం శాంతిమయం కావాలి



చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

గార: ప్రపంచం శాంతిమయం కావాలని బిషప్ బి.జాషువా అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మండల కేంద్రంలోని ఏసుక్రీస్తు మహిమ మందిరంలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. క్రీస్తు సందేశాన్ని తెలియజేసి ఆశీర్వచనలు అందజేశారు. మహిళలు గీతాలు ఆలపించారు. చర్చి క్యాలండర్‌ను ఆవిష్కరించారు. శ్రీకూర్మం పంచాయితీ చింతవలస చర్చిలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. చిన్నారులకు బహుమతులు అందజేశారు.

లావేటిపేటలో మేలుకొలుపు



నగరసంకీర్తన చేస్తున్న హిందూ పరిషత్ సభ్యులు

ఎచ్చెర్ల: మండలంలోని ధర్మవరం పంచాయతీ లావేటిపేటలో హిందూ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం నగరసంకీర్తన నిర్వహించారు. ఆయోధ్య రాముని అక్షింతలు, కరపత్రాలను ఊరేగించారు. హిందూ పరిషత్ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



నారాయణ తిరుమలలో భక్తుల రద్దీ

శ్రీకాకుళం కల్చరల్: కొత్త సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు ఆలయాలకు వెళ్లి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమలలో వేంచేసిన వెంకటేశ్వరస్వామి దేవాలయానికి, గుడివీధిలోని ఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయం, పాలకొండ రోడ్డులోని విజయగణపతి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజలు చేశారు. సత్యసాయి మందిరాల్లో భజనలు జరిగాయి. పెద్దమందిరంలో డీఈవో వేంకటేశ్వరరావు, పూర్వ అధ్యక్షులు రమణబాబు, మందిరం కన్వీనర్ మురళీకృష్ణ, జిల్లా సేవాదళ్ సమన్వయకర్త రామచంద్రరావుల ఆధ్వర్యంలో ప్రత్యేక భజనలు చేశారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి



ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు

వజ్రపుకొత్తూరు: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణ అన్నారు. పూండి–గోవిందపురంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం నరేంద్రమోదీ 17 సంక్షేమ పథకాలను ప్రజలు అందిస్తున్నారన్నారు. వాటిని పొందేందుకు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుంటు ధనరాజు, తమ్మినాన తారకేశ్వరరావు, ఈవోపీఆర్డీ డి.తిరుమలరావు, వివిధ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



ఆలయ అర్చకుడుకి అక్షింతలు అందజేస్తున్న రామ భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: బలగలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం గ్రామంలో అయోధ్య రాముని అక్షింతలు సోమవారం పంపిణీ చేశారు. దుర్గామహేశ్వర ఆలయంలో అక్షింతలు అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు, రామ భక్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో..

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు చోట్ల అయోధ్య శ్రీరాముని అక్షింతలను సోమవారం పంపిణీ చేశారు. బలగ హరేరామమందిరం ఆధ్వర్యంలో భక్తులు ఇంటింటికీ వెళ్లి అక్షింతలను ప్రజలకు అందజేశారు. మంగువారి తోటలోని సంపత్‌వినాయక ఆలయంలో అర్చకులు మోహన కృష్ణమాచార్యులు, ధర్మకర్త కొండా రాంబాబులు భక్తులకు అక్షింతలను పంపిణీ చేశారు.



అక్షింతలు పంపిణీలో భవానీ భకులు

అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

గార: అంపోలు పంచాయతీ చల్లపేట గ్రామంలో ఆయోధ్య రాముని అక్షింతలను సోమవారం పంపిణీ చేశారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు, అయ్యప్ప సేవాసంఘం జిల్లా కార్యదర్శి శ్రీరంగం మధుసూదనరావు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. భవానీ భక్తులు పాల్గొన్నారు.

బానిసత్వ విముక్తి కోసమే పోరాటం



ర్యాలీ చేస్తున్న సమతా సైనిక్ దళ్ కార్యకర్తలు

టెక్కలి: బానిసత్వం విముక్తి కోసం చేసిన పోరాటమే భీమాకోరేగావ్ అని సమతా సైనిక్ దళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా రామారావు అన్నారు. స్థానిక అంబేడ్కర్ జంక్షన్‌లో భీమా కోరేగావ్ విజయోత్సవ దివాస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి ర్యాలీ చేశారు. 1818 జనవరి ఒకటో తేదీన మహారాష్ట్రంలో సుమారు 500 మంది దళితుల బానిసత్వ సంకెళ్లను తెంచుకోవడానికి పీష్వాలతో చేసిన భీకర పోరాటంలో సాధించిన విజయగాథ ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపిందని గుర్తు చేశారు. పీష్వాల చేతిలో తీవ్రమైన అణచివేతకు గురైన దళితులు తిరుగుబాటు చేసి విజయం సాధించారని దానికి ప్రతీకగా ఏటా జనవరి ఒకటో తేదీన విజయోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రామారావు తెలిపారు. కార్యక్రమంలో కె.దాలయ్య, పి.ఆదవరావు, పి.నాగేశ్వరరావు, బి.చిన్నారావు, ఎ.మాధవరావు, ఎస్.శివప్రసాద్, పి.రామకృష్ణ, జి.లచ్చయ్య, నాగు, చంద్రశేఖర్, టి.బాలకృష్ణ, సిసింద్రి పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం



సన్మానం పొందిన క్రీడాకారులతో ఎంపీపీ నీలవేణి, పార్టీ నాయకులు

0వజ్రపుకొత్తూరు రూరల్: పల్లిసారధి గ్రామానికి చెందిన క్రీడాకారులను ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి చేతుల మీదగా సోమవారం ఘనంగా సన్మానించారు. కబడ్డీ, పరుగు పందెం (అండర్ 14–19 విభాగాల్లో) జాతీయ స్థాయి క్రీడలలో రాణించిన సంగారి హర్షిత, తామాడ లిష, పోతనపల్లి దిశ, పోతనపల్లి యమున, బత్తిని ఆకాంక్ష, అర్జి మేఘన, బర్ల సింధుజ, అర్జి భువన, పి.యములను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నీలవేణి, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అవరోధించాలని అకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని కుసుమ, కోచ్ నారాయణ, గ్రామ పెద్దలు, వైఎస్సార్ సీపీ నాయకులు బత్తిని హేమంత్, మన కుటుంబ సంఘ సభ్యులు కె.వెంకటరమణ, ఎ.ఉదయ్‌కుమార్, బి.మోహన్‌రావు, యువతీయువకులు ఉన్నారు.

టీడీపీవి నయవంచన సభలు



మాట్లాడుతున్న అప్పన్న, మురళి, తదితరులు

నరసన్నపేట: బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, ఇన్నాళ్లు పట్టించుకోని టీడీపీ ఇప్పుడు జయహో బీసీ సభలంటూ ప్రజల వద్దకు వచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు మోసపూరితమని పొందర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజాపు అప్పన్న అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ ఆరంగి మురళి, పార్టీ నాయకుడు కేసీహెచ్‌బీ గుప్తతో కలిసి ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండటంతోనే టీడీపీ కొత్తగా బీసీలకు రక్షణ చట్టం, ప్రత్యేక మేనిఫెస్టో కట్టు కథలు అల్లుతుందని విమర్శించారు. ప్రజలు 14 ఏళ్లు అధికారం ఇస్తే బీసీలను పట్టించుకోకుండా.. పెత్తందార్లు అయిన మరికొన్ని కులాలకు అందలం ఎక్కించారన్నారు. బీసీ జయహో నినాదం దొంగనాటకమన్నారు. వైఎస్సార్‌సీపీలో బీసీ కులాలకు సమాన ప్రాతిపదికన గౌరవం కల్పించారన్నారు. 56 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు పెట్టి ఆయా కులాలకు మేలు చేశారన్నారు. జిల్లాలో మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అందరూ వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారని స్పష్టం చేశారు.

ఆపోటా క్యాలెండర్ ఆవిష్కరణ



కవిటి: క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి ధర్మాన, సంఘ నాయకులు

కవిటి: ఆంధ్రప్రదేశ్ ఒరియా ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను శ్రీకాకుళంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం ఆవిష్కరించారు. 2012 డీఎస్సీ ఉపాధ్యాయులు తయారు చేసిన ఈ క్యాలెండర్‌ను ప్రారంభించిన కార్యక్రమంలో రాష్ట్ర ఒరియా మైనార్టీ అధ్యక్షుడు సత్యన్నారాయణపాడి, ఆంధ్రప్రదేశ్ ఒరియా టీచర్స్ అసోసియేషన్ సంఘం నేతలు దుర్గాప్రసాద్‌చౌదరి, బృందావనప్రియా, బాపూజీ, రఘునాధగౌడ పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యే లక్ష్యం



పూర్వ విద్యార్థులను సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: విలువలతో కూడిన విద్యను అందించడం గురజాడ విద్యాసంస్థలకే సొంతమని పూర్వ విద్యార్థి, ఉదర సంబంధిత వ్యాధి నిపుణులు డాక్టర్ గొండు గంగాధర్, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సీహెచ్ హరిత అన్నారు. మునసబుపేటలోని గురజాడ విద్యాసంస్థల్లో సోమవారం ఏర్పాటు చేసిన గాయత్రి స్కూల్ వార్షికోత్సవంలో వారు మాట్లాడారు. స్కూల్ స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు విద్యనందిస్తున్న స్కూల్ యాజమన్యాన్ని అభినందించారు. గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి. స్వామినాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే ధ్యేయమన్నారు.కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ జి.సంయుక్త, కరస్పాండెంట్ ఎ.రంగారావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.కె. జయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. పూర్వ విద్యార్థులను సత్కరించారు.

పరీక్షలకు సమాయత్తం చేయాలి

- ప్రిన్సిపాల్ కీర్తి తవిటినాయుడు



ప్రిన్సిపాల్ తవిటినాయుడును సత్కరిస్తున్న అధ్యాపకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: ఏడాది మార్చి ఒకటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సమాయత్తం చేయాలని కొయ్యాం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కీర్తి తవిటినాయుడు కోరారు. సోమవారం కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అధ్యాపకులతో పరీక్షలపై సమీక్షించారు. ఉత్తీర్ణత శాతం మెరుపగడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని, ప్రాక్టికల్స్ పరీక్షల కోసం పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తవిటినాయుడును కళాశాల సిబ్బంది దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సనపల షణ్ముఖరావు, పేడాడ నర్సింగరావు, పైడి హేమలత, కొయ్యాన రామారావు, సీపాన నర్సింగరావు, వెంకటరమణ, మురళి, గోవిందరావు ఉన్నారు.